


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com


నిజామాబాద్ కామారెడ్డి



మంగళవారం 4 మార్చి 2025 3 పేజీలు


# పల్లెల్లో గుప్పుమంటున్న గంజాయి..!





సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి

ఒకప్పుడు హైదరాబాద్ లాంటి నగరాలకే పరిమితమైన గంజాయి నేడు పల్లెల్లో విచ్చలవిడిగా గంజాయి రవాణా విక్రయాలు వినియోగం జరుగుతున్నాయి. కొందరు అక్రమ వ్యాపారులు గంజాయి విక్రయాలతో లక్షల రూపాయలు గడిస్తున్నారు. యువకులు కళాశాల పాఠశాల విద్యార్థుల లక్ష్యంగా తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు గంజాయిని అలవాటు చేస్తున్నారు. అలవాటుగా మారిన గంజాయి వినియోగం వ్యసనంగా తయారై యువకులు విద్యార్థులు బలి పశువులుగా మారుతున్నారు.

2లో

- చెడు వ్యసనాలకు బానిసలవుతున్న యువత
- ఆచేతన వ్యవస్థలో జీవితాలు చిద్రం..
- గమ్యంలేని దారిల మారుతున్న వైనం..!
- దూకుడు పెంచిన పోలీసులు
- అయినా ఆగని అక్రమ వ్యాపారం

## కస్టమ్స్ మిల్లింగ్ రైస్ సేకరణ త్వరగా జరగాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి

కస్టమ్స్ మిల్లింగ్ రైస్ సేకరణ త్వరగా జరగాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం పౌర సరఫరాల అధికారులతో తన ఛాంబర్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 2023-24 రబీ, 2024-25 ఖరీఫ్ కాలమునకు సంబంధించిన సి.ఏం.ఆర్. సేకరణకు మిల్లులను తనిఖీ చేయాలనీ అన్నారు. సహాయ పౌరసరఫరాల అధికారులు, ఎన్ ఫోర్స్ డిప్యూటీ తహసీల్దార్లు క్షేత్ర స్థాయిలో పర్యటించి సి.ఏం.ఆర్. సేకరణకు మిలర్లపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. క్షేత్ర స్థాయి సిబ్బంది పనితీరు మెరుగుపరచుకోవాలని, అలసత్వం ప్రదర్శిం చిన వారిపై చర్యలు చేపట్టాలని అన్నారు. సి.ఏం.ఆర్. సరఫరా చేయని మిల్లుల యజమానులకు నోటీసులు జారీచేయాలని తెలిపారు. 2023-24 రబీ సీజన్లో 122064 టన్నుల డెలివరీ చేసి 58 శాతం పూర్తి చేసినారని, 94,295 టన్నుల సి.ఏం.ఆర్. ను మార్చి 17 నాటికి వంట శాతం పూర్తి చేయాలని తెలిపారు. అదేవిధంగా 2024-25 ఖరీఫ్ సి.ఏం.ఆర్. సేకరణకు సంబంధించి ఏర్పాట్లు చేయాలనీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం ప్రకారం ఫిలిప్పీన్స్ దేశానికి ఎగుమతి చేయవలసిన బియ్యాన్ని జిల్లా టార్గెట్ 3 వేల టన్నుల త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, జిల్లా మార్కెటింగ్ అధికారిని రమ్య, తదితరులు పాల్గొన్నారు.



## ఏసీబీకి చిక్కిన సబ్ రిజిస్ట్రార్

సూర్య మోపాల్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో సబ్ రిజిస్ట్రార్ శ్రీ రామరాజు ఏ సీ బీ కి చిక్కారు. రిజిస్ట్రేషన్ చేసే విషయంలో రూ. 10వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## ఆర్జీలను పరిశీలించి సత్వర చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. భూముల సమస్యలు, రెండుపడక గదుల ఇళుమంజూరు, రైతు భరోసా, మున్సిపల్ వార్డుల్లో పారిశుధ్య (మిగతా 2లో)



# పల్లెల్లో గుప్పుమంటున్న గంజాయి...!

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి

**- మత్తుకు కట్టు బానిసై...**

కుటుంబ బంధవ్యాలు విలువల మధ్య పెరగాల్సిన యువత నేడు చెడు సంబంధాలతో మత్తుకు కట్టు బానిసై బంధవ్యాలను బంగారం లాంటి భవిష్యత్తును చెట్లు పుట్ట గట్లు బెల్టు షాపుల మధ్య బీరు బ్రాందీ సీసాలు గంజాయి సిగరెట్లు తాగుతూ కాలం గడుపుతూ సమయాన్ని వృధా చేస్తూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు.

**- చెరువుగట్ల వెంబడి...**

తల్లిదండ్రులు జీవిత అనుభవాలు జీవిత సత్యాలు చెప్పిన వినకుండా దోస్తులు పిలిస్తే బయట పసందని చెరువు గట్ల వెంబడి గంజాయి సేవిస్తూ పొద్దంతా అక్కడే కూర్చుండి బంగారు భవిష్యత్తును చేజేతుల నాశనం చేసుకుంటున్నారు. ద్విచక్ర వాహనాలు దీనికి తోడు సెల్ఫోన్లతో విచ్చలవిడిగా విష సంస్కృతిని తలకెక్కిస్తూ తల్లిదండ్రులను మోసం చేస్తూ యువత ఎంజాయ్ చేస్తూ మత్తుకు చిత్తవుతుంది. విచక్షణ విజ్ఞానం కోల్పోయి ప్రవర్తిస్తున్నారు. కుటుంబం సమాజానికి ఉపయోగపడాల్సిన యువకుల మేధస్సు మొద్దు వారి మత్తు పానీయాలను శరీరానికి ఎక్కించుకొని నిరుపయోగంగా నిర్జీవంగా బతుకులను ఈడుస్తున్నారు. ఆ చేతన వ్యవస్థలో జీవన విధానాన్ని ఛిద్రం చేసుకుంటున్నారు. హైదరాబాద్ కామారెడ్డి పట్టణాల నుండి కొందరు అక్రమార్కులు గుట్ట చప్పుడు కాకుండా మండల వ్యాప్తంగా గంజాయి సరఫరా చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గంజాయి వ్యాపారానికి అడ్డుకట్ట వేయకపోతే మంచి భవిష్యత్తు ఉన్న యువత మత్తు రొంపిలోకి దిగి వారి జీవితాలను నాశనం చేసుకునే అవకాశం ఉంది. యువకుల బానిసత్వాన్ని ఆసరాగా చేసుకుని అక్రమార్కులు ఆడిందే ఆటగా పాడిందే పాటగా దందాను సాగిస్తున్నారు. ఉన్నతాధికారులు గంజాయి అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపి యువత పెడదారి పట్టకుండా నిలువుదల చేయాలని స్థానికులు కోరుతున్నారు.



## హామీలు అమలు చేసే వరకు పోరాటం

### - మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్

సూర్య- బిక్కనూర్

శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు పోరాటం చేస్తూనే ఉంటామని,మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ అన్నారు. సోమవారం ఆయన నివాసం వద్ద బిఆర్ఎస్ పార్టీ క్యాలెండర్,డైరీ లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలను గాలికి వదిలి కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ప్రతి హామీని అమలు చేసే వరకు ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు.మహిళను, రైతులను,కూలీలను కార్మికులను అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్ దన్నారు. కెసిఆర్ 10 సంవత్సరాల పాలనలో రాష్ట్రాన్ని దేశంలోనే అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపారన్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై కెసిఆర్ కేటీఆర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేసి మరోసారి కెసిఆర్ ని ముఖ్యమంత్రిని చేసేవరకు పోరాడుతామన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు అంజనేయులు, నాయకులు జుకంటి ప్రభాకర్ రెడ్డి, బలవంతరావు, బాలచంద్రం,బాలమణి మధుసూదన్ రావు,పార్టీ అధికార ప్రతినిధులు బల్వంత్ రావు, గెని శ్రీనివాస్ గౌడ్, యూత్ అధ్యక్షుడు భాను,నీరడి శంకర్,కృష్ణ మూర్తి పార్టీ నాయకులు పాల్గొన్నారు

## కవిత్వం పై అవగాహన సదస్సు- పాల్గొన్న రచయితలు

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ ఆర్ట్స్ %ఐ% సైన్స్ కళాశాల (స్వ), కామారెడ్డి తెలుగు విభాగంలో " కవితా రచన మెలకువలు" అనే అంశంపై ఒక్కరోజు కార్యశాలను నిర్వహించడం జరిగిందని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె విజయకుమార్ అన్నారు.ఈ వర్క్ షాప్ కు కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. విజయ్ కుమార్ అధ్యక్షత వహిస్తూ తెలుగు సాహిత్యంలో కవిత్వం మనిషి ఒక ఉన్నతుడిగా మార్చడానికి ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈనాటి కార్యశాలకు ముఖ్య అతిథిగా వచ్చినటువంటి ప్రముఖ కవి, రచయిత డా. కాసర్ల నరేశ్ రావు మాట్లాడుతూ ప్రతి వ్యక్తిలో కవి దాగుంటాడని, ఆ కవి కాలపరిస్థితులకు అనుగుణంగా ప్రతిస్పందిస్తాడని తెలియజేశారు. ఇంకా విద్యార్థులకు కవిత్వం రాయడంలో ఉండే మెలకువలు తెలియజేశారు. ఈ సమావేశంలో తెలుగు విభాగం అధ్యక్షులు డా. పి. విశ్వ ప్రసాదు మాట్లాడుతూ కవిత్వం మనిషిలోని అంతర్గత కోణాన్ని ఆవిష్కరిస్తుందని తెలియజేశారు. ఈ సమావేశంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. కె. కిష్టయ్య, హింది విభాగ అధిపతి డా. జి. శ్రీనివాసరావు, తెలుగు అధ్యాపకులు కె. రవి కుమార్, జి. మల్లేశం, ఎన్. ఆంజనేయులు ఇతర విభాగాలకు చెందిన అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.






## విశ్వశాంతి పురస్కార అవార్డులు దక్కించుకున్న ముగ్గురు

సూర్య మోర్తాడ్

హైదరాబాద్ రవీంద్ర భారతి లో శ్రీ ఆర్యాణి సకల కళ వేదిక వారు జాతీయస్థాయి మరియు ఉగాది పురస్కారాలు 2025 విశ్వశాంతి పురస్కారాలను ప్రజాసేవ దృక్పథం కలిగిన ముగ్గురికి అందజేశారు. వివరాల్లోకి వెళితే మోర్తాడ్ మండల కేంద్రానికి చెందిన మామిడాల మనోహర్, మోత్కు భూమన్నలు కాగా దొన్ పాల్ గ్రామం మాజీ సర్పంచ్ పర్స దేవన్న లకు విశ్వశాంతి పురస్కార అవార్డులను అందజేస్తూ శాలువాలతో సన్మానించి, అవార్డులను ముగ్గురికి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సోమవారం 'నేటి సూర్య దినపత్రిక ' తో ప్రత్యేకంగా వారు మాట్లాడారు. వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించినందుకు గాను ఈ అవార్డుల ప్రధానం చేయడం జరిగిందన్నారు. జాతీయస్థాయి ఉగాది పురస్కారాలు అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సేవలను గుర్తించి మా ప్రతిభకు ప్రోత్సాహంగా అవార్డుల ఎంపిక చేసినందుకు మాకు ఈ పురస్కారాలు దక్కడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. అవార్డులు అందుకున్న ముగ్గురు గత కొన్నేళ్లుగా ప్రజల మధ్య ఉంటూ వారికి తోచిన విధంగా ప్రజలకు సేవలతో పాటు, సహాయ సహకారాలు అందిస్తూ వస్తున్నారు. అందుకే ఈరోజు శ్రీ ఆర్యాణి సకల కళావేదిక వారు గుర్తించి ముగ్గురికి విశ్వశాంతి పురస్కారాలు అవార్డులను అందించినట్లు చెప్పారు. ఇది మా జీవితంలో మరిచిపోలేని రోజుగా అభివర్ణించారు.

## అడవుల రక్షణ విద్యార్థి దశ నుండే నేర్చుకోవాలి

సూర్య- బిక్కనూర్



అడవుల రక్షణ విద్యార్థి దశ నుండే నేర్చుకోవాలని, మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు నరసింహారెడ్డి చెప్పారు. సోమవారం సెంటర్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్,నేషనల్ గ్రీన్ కార్ప్స్ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు విత్తన బంతులు తయారు చేశారు. 20 రకాల విత్తన రకాలను సేకరించి వెయ్యి విత్తన బంతులు తయారు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ విత్తన బంతుల్ని ఎండబెట్టి నిల్వ ఉంచి జూన్ మూడో వారంలో అడవిలో అటవీశాఖ చూపించిన ప్రదేశంలో వీటిని విసిరి వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి శ్రీనాథ్,సైన్స్ ఉపాధ్యాయులు రాజు, సరిత,సుజాత,ప్రసన్న పాల్గొన్నారు.

## అర్జీలను పరిశీలించి సత్వర చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమాలు, మున్సిపల్ రోడ్లు ఆక్రమణ, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ రోజు ప్రజావాణి లో (52) ఫిర్యాదులు అందాయి.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన అర్జీలను పరిశీలించి సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పెండింగులో ఉన్న అర్జీలపై చర్యలు చేపట్టి దరఖాస్తు దారునికి సమాచారం అందించాలని తెలిపారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ సీఈవో చందర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నిజామాబాద్ అర్బన్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు

సూర్య మోపాల్




నిజామాబాద్ జిల్లాలో గత కొంత కాలం నుండి ఏ సి బి, అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎప్పుడు ఏ ఆఫీస్ పై సోదాలు చేస్తారని అవినీతి పరులు భయపడుతున్నారు. నిజామాబాద్ అర్బన్ సబ్ రిజిస్టర్ కార్యాల యంలో సోమవారం ఉదయం అవినీతి నిరోధక శాఖ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఓ సబ్ రిజిస్టర్ ను విచారిస్తున్నట్లు తెలిసింది. అర్బన్ కార్యాల యం పరిధిలో ప్రస్తుతం ఇద్దరు రెగ్యులర్ సబ్ రిసజిస్ట్రర్లు పని చేస్తున్నారు. అయితే డాక్యుమెంట్ల వెనక పెద్ద ఎత్తున వసూళ్లు చేస్తున్నారనే ఆరోపణలు వున్నాయి. ప్రత్యేకించి పార్టీ రిజిస్ట్రేషన్ల కోసం తాము అడిగినంత చెల్లిస్తానే ప్రక్రియ పూర్తి చేస్తున్నారు. లేదంటే కొర్రీలు పెడుతున్నారు. దీంతో పలువురు బాధితులు ఏ సీ బీ ని ఆశ్రయించినట్లు తెలుస్తుంది. తనిఖీలకు సంబంధించి పూర్తి వివరాలు ఏ సీ బీ అధికారులు త్వరలో వెల్లడించనున్నారు.

## మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు

సూర్యభీమ్‌గల్



హోటల్స్, బేకరీ నిర్వాహకులు పరిశుభ్రత పాటించకుంటే మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ కమీషనర్ గోపు గంగాధర్ హెచ్చరించారు. సోమవారం పట్టణంలోని పలు బేకరీ, హోటల్స్ లను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా బేకరీ లో ఆహార పదార్థాల తయారీకి వాడుతున్న ముడి సరుకులను స్వయంగా పరిశీలించారు. కేక్ లు, బిస్కెట్ లు ఇతర ఆహార పదార్థాలను తయారు చేసేందుకు వినియోగిస్తున్న రంగులు, రసాయనాలు అనుమతి ఉన్నవాటినే ఉపయోగించాలన్నారు. గడువు ముగిసిన ఆహార పదార్థాలను విక్రయించవద్దని సూచించారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడితే మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అవసరం ఐతే షాప్ లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా నిబంధనలు పాటించని బేకరీ యజమానులకు జరిమానా విధించారు. ఈ తనిఖీల్లో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు ఆశీస్సులు అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా

సూర్య ఎల్లారెడ్డి



కాంగ్రెస్ నాయకుడు జాలల్పూర్ కుర్మ సిద్దిరాములు తమ్ముడు ఆర్మీ జవాన్ ప్రవీణ్ వివాహ వేడుకలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా సోమవారం పాల్గొన్నారు దంపతులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వారితో పాటు ఎల్లారెడ్డి సొసైటీ డైరెక్టర్ నాగం గోపికృష్ణ తో %% 4 వార్డ్ అధ్యక్షులు శంకర్ అలాగే ఎల్లారెడ్డి యూత్ అధ్యక్షులు సిద్దిరాములు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సృజన్ గౌడ్ గ్రామ నాయకులు మిత్రులు పాల్గొన్నారు

## ప్రతిభావంతులకు సన్మానం

సూర్యభీమ్‌గల్

జాతీయ సమైక్య శిభిరంలో పాల్గొని చక్కని ప్రతిభ కనబరిచిన ప్రతిభవంతులకు సోమవారం సన్మానం చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సతీష్ ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ నర్సాపురం జిల్లాలోని కళాశాలలో పదిరోజుల పాటు జాతీయ సమైక్య శిబిరం నిర్వహించారు. ఇందులో పాల్గొన్న తెలంగాణ స్టేట్ కాంటిజెంట్ లీడర్ పడిగేల సుదర్శన్, ఉత్తమ వాలంటీర్ చింత గంగప్రసాద్ లు చక్కని ప్రతిభ కనబరిచారు. శిభిరం నుండి తిరిగి వచ్చిన వీరిని సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ సుమలత, కళాశాల అకాడమీ కోఆర్డినేటర్ శ్రీనివాస్, లెక్చరర్స్ లావణ్య, శంకర్, భూమన్న, గంగాధర్, రాజు, క్రాంతి కుమార్, మోహినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# పవిత్ర రంజాన్ మాసం ప్రారంభంతో జిల్లాలోఆధ్యాత్మిక సందడి.

## - రెండో రోజు రంజాన్ ఉపవాస దీక్షలు

**సూర్య ,నాగిరెడ్డి పేట్**

ముస్లిం సోదరుల పవిత్ర మాసం రంజాన్ ప్రారంభమైంది. ఆదివారం నుంచి రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభమైనాయి. సోమవారం రెండో రోజు ఉపవాస దీక్షలను ముస్లిం సోదరులు చేపట్టి ఇళ్లలోనూ, ఆయా మసీదులోనూ ఉపవాస దీక్షను విరమించారు.పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం కావడంతో జిల్లా వ్యాప్తంగా ముస్లిం సోదరులు రంజాన్ ఉపవాస దీక్షలను భక్తిశ్రద్ధలతో చేపడుతున్నారు. ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ రంజాన్ మాసంలోనే అవతరించబడింది. దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం పై ఖురాన్ పవిత్ర గ్రంథం సృష్టి కర్త అయిన అల్లాహ్



అవతరింపజేశారు. పవిత్ర గ్రంథం ఖురాన్ రంజాన్ నెలలో అవతరించబడడంతో ఈ మాసానికి అత్యంత ప్రాముఖ్యత కల్గింది. రంజాన్ నెలలో ప్రతి ముస్లిం నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు పాటిస్తారు. దీక్షాపరులు ప్రతి రోజు ఐదు సార్ల నమాజ్ చేస్తూ, ఖురాన్ ను చదువుతూ, భగవంతుని ప్రార్థిస్తూ దైవ చింతనలో గడుపుతారు.సూర్యోదయానికి ముందే తెల్లవారు జామున సుమారు నాలుగు గంటల ప్రాంతంలో సహర్ వేళలో భోజనం చేసి ఉపవాస దీక్షను చేపడతారు. తిరిగి సాయంత్రం సూర్యాస్తమయం అయ్యాక ఇఫ్తార్ తో ఉపవాస దీక్షను విరమిస్తారు. ఖర్జూర పళ్ళతో, వివిధరకాల పండ్లు, ఫలాలతో ఉపవాస దీక్షను విరమిస్తారు. పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైనందున జిల్లాల్లో మసీదులన్నీ ముస్తాబైయ్యాయి. ఉపవాస దీక్షాపరులు ప్రతిరోజు ఐదు సార్లు నమాజ్ చేయడానికి, ఉపవాస దీక్షలు విరమించడానికి మసీదులకు వెళ్ళనుండటంతో మసీదులకు రంగులువేసి, రంగురంగుల విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించి ముస్తాబు చేశారు. రంజాన్ నెల రాకతో జిల్లాలో నెల రోజులపాటు ఆధ్యాత్మిక సందడి నెలకొన నుంది.

## ఇక నుంచి ట్యాబుల ద్వారా విద్యా బోధన మండల విద్యాధికారి

**సూర్య బాల్కొండ**

బాల్కొండ ఉన్నత పాఠశాలకు పిఎం శ్రీ కింద డిజిటల్ పాఠాలబోధనకు ట్యాబులు మంజూరు చేయడం జరిగిందని,వాటిని ఈ రోజు మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ పంపిణీ చేసారు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు మెరుగైన విద్యా సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో కేంద్ర కేంద్ర ప్రభుత్వం 2020లో ప్రవేశపెట్టిన నూతన విద్యావిధానం లో భాగంగా పీఎం శ్రీ (ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైసింగ్ ఇండియా పథకం కింద బాల్కొండ ఉన్నత పాఠశాలకు 25 ట్యాబులు పంపిణీ చేయడం జరిగింది. మారుతున్న కాలానికి అనుగుణంగా శాస్త్ర సాంకేతిక ప్రభుత్వ పాఠశాలల్లో సాంకేతికతను ఉపయోగించి విద్యార్థుల చదువులను ఉన్నతంగా కొనసాగించాలని ఏర్పాటు చేస్తున్నారు ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ బోధనను ఎంపిక చేసిన పాఠశాలల్లో అమలు చేస్తున్నారు అలాగే ఇప్పటికే ఎంపిక ఎంపికైన బాల్కొండ ఉన్నత పాఠశాలకు 25 ట్యాబులు (వీటి విలువ సుమారు 5. లక్షలు )అందించారు ఇప్పటికే బాల్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దృశ్య బోధనా అమలవుతుంది మన -ఊరు మనబడి కింద రెండేళ్ల క్రితం ఎంపికైన బాల్కొండ ఉన్నత పాఠశాలలకు ఇంటరాక్టు ఫ్లాట్ ప్యానెల్ ను ప్రభుత్వం సమకూర్చింది ఆధునిక సాంకేతికను ఉపయోగించి ఉపయోగించుకొని తెరపై విద్యార్థులకు కళ్ళకు కట్టినట్టు పాఠాలను బాల్కొండ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు బోధిస్తున్నారు ఈ అంశాలను నేరుగా చూసుకునేలాగా సాధన చేసేలా ఉండేందుకు విద్యార్థులకు వాటిని సమకూర్చున్నారు 8 ,9 , మరియు 10తరగతి విద్యార్థులకు ట్యాబుల ద్వారా పాఠాల గురించి సందేహాలను నివృత్తి చేయనున్నారని మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వరి తెలిపారు.

## ఎడ్ల బండ్ల ద్వారా ఇసుక తీసుకునేందుకు అవకాశం ఇవ్వండి

**సూర్య,భీమ్‌గల్**

భీమ్‌గల్ మున్సిపల్ లో ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి కి అవకాశం లేదని, ప్రత్యామ్నాయంగా ఇసుక ను ఎడ్ల బండ్ల ద్వారా తీసుకుని ఉపాధి పొందెందుకు అవకాశం కల్పించాలని ఎడ్ల బండ్ల నిర్వాహకులు కోరారు. సోమవారం ఎడ్ల బండ్ల ద్వారా ఇసుక తీసుకుని స్థానిక నిర్మాణ దారులకు సరఫరా చేయడం ద్వారా ఉపాధి పొందుతున్న కూలీలు సర్వసమాజ్ ను ఆశ్రయించారు. ఈ సందర్భంగా సర్వసమాజ్ ద్వారా అధికారులతో మాట్లాడి ఎడ్ల బండ్ల ద్వారా ఇసుక తీసుకునేందుకు అవకాశం కల్పించాలని కోరారు. తాము ఎడ్ల బండ్ల ద్వారా తెచ్చిన ఇసుక ను కేవలం స్థానిక నిర్మాణాలకు విక్రయించడం జరుగుతుందని తెలిపారు. ఉపాధి పని లేక పోవడం తోనే తాము పొట్టకూటి కోసం ఎడ్ల బండ్ల ద్వారా ఇసుక తెచ్చి స్థానికులకు విక్రయించడం జరుగుతుందన్నారు. ఎడ్ల బండ్ల ద్వారా తెస్తున్న ఇసుక తో తాము ఇసుక అక్రమ రవాణకు పాల్పడడం లేదన్నారు. కేవలం కూలి పని లేక పోవడం తోనే కుటుంబ పోషణ నిమిత్తం ఎడ్ల బండ్ల ద్వారా ఇసుక తెచ్చి బ్రతుకుతున్నామని పేర్కొన్నారు. నిరుపేదలం అయిన తమకు ఉపాధి కల్పించేందుకు సర్వసమాజ్ ద్వారా అధికారులతో మాట్లాడి అవకాశం కల్పించాలని కోరారు. సర్వసమాజ్ ద్వారా అధికారులతో చర్చించి సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని మన ఊరు వాళ్ళాయన మీకు తగిన న్యాయం చేస్తానని సర్వసమాజ్ కమిటీ అధ్యక్షులు నీలం రవి హామీ ఇచ్చారు.




## జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపికైన విద్యార్థి

**సూర్య- ఐక్కనూరు**



మండలంలోని సిద్దరామేశ్వరనగర్ గ్రామానికి చెందిన అకుల్ జాతీయస్థాయి ఆర్చరీ క్రీడలకు ఎంపికయ్యాడు. ఆదివారం కొల్లూరు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో అండర్-12 విభాగంలో పాల్గొని ఉత్తమ ప్రతిభ చూపి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు కోచ్ ప్రతాప్ దాస్ తెలిపారు. గత 2సంవత్సరాలుగా అకుల్ దోమకొండ గడికోటలో కోచ్ ప్రతాప్ దాస్ ఆధ్వర్యంలో శిక్షణ తీసుకుంటున్నాడు. జాతీయస్థాయికి అకుల్ ఎంపిక కావడం పట్ల తాను చదువుకుంటున్న మండల కేంద్రంలోని శ్రీ చైతన్య విద్యానికేతన్ ఉపాధ్యాయులు, అధికారులు పలువురు అభినందించారు.

## మండలంలో కొనసాగుతున్న వ్యాధి నిర్ధారణ పరీక్షలు

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు 30 సంవత్సరాల పైబడిన వారికి బిపి, షుగర్, క్యాన్సర్ ఇతర వ్యాధుల నిర్ధారణ కోసం చేపట్టిన వైద్య పరీక్షలు మండలంలోని అన్ని గ్రామాలలో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మండల వైద్యురాలు దివ్య, ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణులు వ్యాధి నిర్ధారణ పరీక్షలను ఆరోగ్య ఉప కేంద్రాలలో పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మరో 30 రోజుల్లో నిర్ధారణ పరీక్షలు పూర్తిచేయాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. మండలంలోని 30 సంవత్సరాల పైబడిన వారు ఆరోగ్య సిబ్బందికి సహకరించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు హేమలత, యాదమ్మ, మంజుల, రేణుక వైద్య సిబ్బంది ఉన్నారు

## జాతీయ స్థాయిలో సత్తా చాటిన జంగంపల్లి విద్యార్థి

**సూర్య- బిక్కనూర్**




మండలంలోని జంగంపల్లి గ్రామంలో ఉన్న ప్రజ్ఞ విద్యాలయంలో ఆరవ తరగతి చదువుతున్న గాడి అక్షయ్ కుమార్ అనే విద్యార్థి జాతీయస్థాయిలో సత్తాచాటాడు. విశ్వం ఎడ్యుకేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన "అబాకస్ మ్యాథమెటిక్స్" పరీక్షల్లో గాడి అక్షయ్ కుమార్ జాతీయస్థాయిలో రెండవ స్థానం సాధించాడు. ఈ సందర్భంగా విద్యార్థికి మెమెంటో తోపాటు సర్టిఫికెట్ ను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ప్రజ్ఞ విద్యాలయ ప్రధానోపాధ్యాయుడు నర్సింలు, కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి గ్రామస్తులు విద్యార్థిని అభినందించారు.

## వివాహ విందు లో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్, రజిత వెంకట్రాంరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్,


**సూర్య,ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రామిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ల ముఖ్య అనుచరుడు, అత్యంత సన్నిహితుడు అంబర్ సింగ్ సోదరుడి లచ్చిరాం వివాహ విందు వేడుక సోమవారం లింగంపేట్ మండలం పర్మల్ల తాండా లో ఘనంగా నిర్వహించారు. అంబర్ సింగ్ ఆహ్వానం మేరకు ఈ వివాహ విందు వేడుక లో మార్కెట్ కమిటీ చైర్మన్ మా రెడ్డి వెంకట్రాం రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. వీరితో పాటు మాజీ జడ్పీటీసీ సామేల్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఎల్లారెడ్డి సొసైటీ మాజీ చైర్మన్ బొంద్ల సాయిలు, ఎన్ టివి సంతోష్, సొసైటీ డైరెక్టర్ సుఖేందర్ రెడ్డి, వెల్లుట్ల సంతోష్ కుమార్, తదితరులున్నారు.

## ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



బీసీ విద్యార్థి సంఘం,టీజేఎస్ ఆధ్వర్యంలో నోడల్ అధికారి షేక్ సలాం కి వినతిపత్రం అందజేసిన టీజేఎస్ జిల్లా అధ్యక్షులు కుంబాల లక్ష్మణ్ యాదవ్,బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు లు కలిసి నూకల అధికారికి వినతి పత్రం అందజేశారు అనంతరం ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ త్వరలో జరగబోయే ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని,విద్యార్థిని విద్యార్థులకు తగిన మౌలిక వసతులు కల్పించాలని అన్నారు.పరీక్ష కేంద్రంలో వేసవి కాలం దృష్ట్యా మంచి నీళ్ల సౌకర్యం కల్పించి అదే విధంగా ప్రతి తరగతి గదిలో ఫ్యాన్స్ ఉండే విధంగా చూడాలన్నారు.పరీక్ష సమయాల్లో విద్యుత్ అంత రాయం కలగకుండా సంబంధిత అధికారులతో మాట్లాడాలని,పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా మాల్ ప్రాక్టీస్ జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## క్యాన్సర్ బాధితురాలికి సకాలంలో ఓ పాజిటివ్ రక్తం అందజేత

### - ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా ముత్యంపేట్ గ్రామానికి చెందిన మంగళపల్లి విజయ (51) క్యాన్సర్ వ్యాధితో హైదరాబాద్ లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నడంతో వారికి ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో వెంటనే స్పందించి మురికి వంశీకృష్ణ సహకారంతో ఓ పాజిటివ్ రక్తాన్ని అందజేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న మహిళకు సకాలంలో రక్తాన్ని అందజేసి ప్రాణదాతగా నిలిచి ఆరవసారి రక్తదానం చేసిన మురికి వంశీకృష్ణ కు ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ తరపున అభినందనలు తెలియజేశారు.ప్రతిరోజు చాలామంది వివిధ చికిత్సల నిమిత్తమై రక్తం కావాలని ప్రార్థించడం జరుగుతుందని వారికి కావలసిన రక్తాన్ని సకాలంలో అందజేయాలంటే రక్తదాతలు ముందుకు రావాలి రక్తదానం చేయాలనుకున్నవారు వారి యొక్క వివరాలను 9492874006 నెంబర్ కి సంప్రదించాలని అన్నారు.

## బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయండి...

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలోని రామారెడ్డి మండల కేంద్రంలోని గంగమ్మ వాగు బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని ఆయా గ్రామాలకు చెందిన పలువురు నాయకులు ఆర్ అండ్ బి అధికారులకు విన్నవించడం జరిగింది. గ్రామస్తులతో పాటు మాజీ జెడ్పిటిసి తొ కలసి ఆర్ అండ్ బి ఈ ఈ కార్యాలానికి వెళ్లడం జరిగిందని ఈ ఈ గారు లీవ్ లో ఉన్నందున ఫోన్లో మాట్లాడడం జరిగిందని వర్షా కాలం వస్తునందున బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని కామారెడ్డి జిల్లా కేంద్రానికి బ్రిడ్జి వారధిగా ఉన్నందున 20 గ్రామాల ప్రజలు ఈ బ్రిడ్జి పై నుండి కామారెడ్డి జిల్లా కేంద్రానికి వివిధ పనుల నిమిత్తము రావడం జరుగుతుంది. రైతులకు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కావున వర్షాకాలము మొదలుకాకముందే బ్రిడ్జి నిర్మాణం పూర్తిగా చేపట్టి అందుబాటులోకి తేవాలని కోరడం జరిగినదని వారు తెలిపారు. డి ఎ ఓ సంతోషి మేడం గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సదాశివ నగర్ మాజీ జెడ్పిటిసి రాజేశ్వరరావు కాలభైరవ స్వామి టెంపుల్ మాజీ చైర్మన్ గంజి సతీష్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పడిగేల శ్రీనివాస్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు జంగం లింగం మరియు రాజు పాల్గొనడం జరిగినది.

## బోధన్ రూరల్ సీఐ పై - ప్రజావాణి లో మహిళా పిర్యాదు.

**సూర్య మోపాల్**



మహిళపై దాడి చేసిన సంఘటన పై బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు పై చర్యలు తీసుకోవాలని ప్రజా వాణి లో జిల్లా కలెక్టర్ తో మొరపెట్టుకున్నారు. సోమవారం నిజామాబాద్ కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి లో కలెక్టర్ కు పిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫిబ్రవరి 13న లక్ష్మీ నరసింహా స్వామి జాతర బ్రహ్మోత్సవల్లో తన పర్స్ పోవడంతో పోలీస్ ఔట్ పోస్ట్ లో పోలీసులకు పిర్యాదు చేసానని తెలిపింది. అక్కడే ఉన్న సీ ఐ విజయ్ బాబు తన మాట వినిపించు కోకుండా లాఠీ తో బాధడని ఆరోపించారు.న్యాయం చేయాలని ఏడపల్లి పోలీస్ స్టేషన్,బోధన్ ఏ సీ పీ,ఇంచార్జ్ సీపీ కి విన్న వించిన న్యాయం జరగ లేదని ఆమె వాపోయారు. ఇప్పటికైనా ఈ ఘటనపై పూర్తి విచారణ చేపట్టి న్యాయం చేయాలని బాధితులు కలెక్టర్ తో తన గోడును వెళ్ళగాక్కారు. సీఐ పై కలెక్టర్ కి ఓ మహిళా పిర్యాదు చేయడంతో జిల్లా లో చర్చనియంశంగా మారింది.